

కాశీనాథ విశ్వం

## 3000

అక్షరం లా మూడు వేల రూపాయల ప్రథమ బహుమతి టెలిగ్రాం అందుకున్నాడు బం బం ఆనందమా? ఆశ్చర్యమా? కలయో నిజమో వైష్ణవ మాయయో! పోతన పద్యం జ్ఞప్తికొచ్చింది బంగారికి!

ఆ సెంట్రల్ కాగితం పుచ్చుకుని సెంటరుకు వచ్చాడు సెంటరు అంటే సాయంత్రం పూట గాంధీ చౌక్ వద్ద చేరే సౌహార్ద్ర మిత్ర కూటమి ఆది! వీళ్లంతా ఒక గూటి పక్షులు! ఒకే మాట ఒకే బాట– లేదు ఒకే పూట కలిసే స్నేహితులనుకోండి పోని

సస్పెన్స్

ఏంటి?

చెప్పుకోండి

మీ అబ్బాయి ఫారిన్ వెళ్లాడా?!

లేదు

మీ ఆవిడ కూతురింటికెళ్లిందా?

కాదు

మీకు రేడియో చాన్స్ వచ్చిందా? కథ రాసే మీకు కవిత్వం పరించమని తాఖీదు వచ్చిందా?

కానే కాదు!"

మరేంటి? చెప్పవయ్యా ? పార్టీ పెట్టాలి తప్పదు నీకు డబ్బులొస్తే ఇప్పుడే పార్టీ! తప్పదంటే తప్పదు

టెలిగ్రాం చూపెట్టాడు తన కథకి పలానా పత్రిక నుండి ఫస్ట్ ప్రైజ్ మూడు వేల రూపాయలు! మిత్ర సమూహం ఎగిరి గంతేసింది ఖుషీ ఖుషీగ బం గారిని కౌగలించుకున్నారు అభినందించారు గొప్ప రచయితవి తప్పక ఆల్ ఇండియా ఫేమ్ అవుతావని ఎప్పటికైనా సాహిత్య అకాడమీ ప్రైజ్ జ్ఞానపీఠ అవార్డు తప్పదని మెచ్చుకున్నారు

బంగారు పొంగిపోయారు కంగారు పడిపోయి నంత బెంగపడిపోయినంత కంగుతిన్నారు మిత్ర బృందం పార్టీ అప్పుడే మందు విందు పెట్టమన్నారు మూడు వేలలో ఐదు వందలే కదా ఆలోచించ లేదు బంగారు గాంధీ చౌక్ వద్ద బ్రాందీ సంగ తేమిటని సంకోచించలేదు చనిపోయి కీర్తిశేషులైన గాంధీగారి కంటే తన మిత్ర సమూహమే గొప్పదని భావించడంలో పొరబాటు అని అనుకోలేదు

బాటిల్స్ కిర్రు కిర్రులు సోడాల పరపరలు గ్లాసుల గలగలలు వాతావరణం ఆహ్లాదకరమైంది ఆనంద సందోహమైంది అమందానందకళిత హృదయారవమైంది అచ్చోటు! ఆహా! ఏమా బంగారి కథా పరిమళం పత్రిక పరిమళం!– ప్రచురించ బోయే బంగారి మొదటి బహుమతి కథ తెచ్చిన మొదటి అనుభూతి! మధురాతి మధురం ఈ కథ బహుమతి

ఆనందమానందమాయెనే బం బంగారు సంబరంగా గంతులేసినట్టు మనసెక్కడికో ఊహాలోకంలోకి తేలిపోయినట్టుంది పరిమళం పత్రికలో బంబం గారి కథానిక వచ్చేసిందని తెల్సి ఆ రోజు సాయంత్రం గాంధీ చౌక్‌లో చేరిన వాళ్లంతా

# ఫాలాక్షుని షైరి

## వయోవృద్ధుని పెళ్ళి!

నగ్న సుందరుల సొంపు సొంపులను రంగురంగుల ఫోటోలుగా తీసి అచ్చొత్తి ప్రచురించే పుస్తకం ప్లే బోయ్ అనే ఆంగ్ల పత్రిక అధిపతి హెఫ్‌హెఫ్నర్ తన 63 ఏళ్ళ బ్రహ్మచారి జీవితానికి స్వస్తి పలికి 63వ పేట 22 ఏళ్ళ కింబర్లీ కాన్‌రాడ్ అనే సుందరిని పెళ్ళాడాడట! ఈమె లోగడ ఆ పత్రికలో తన నగ్నసౌందర్యాన్నంతా ఎన్నో కోణాలలో చూపరులకు అందిచ్చిన మోడల్‌గర్లట! అయితేనేం 63 ఏళ్ళ యువకుడు యీమెకు నచ్చాడట – నో అబ్జక్షన్.

## చిరంజీవి అభిమానుల ఆగడాలు!

నటుడు చిరంజీవి 24వ తేదీ హౌరా మెయిల్లో మద్రాసులో బయలుదేరి రాజమండ్రి వెళుతున్నారని తెలిసిన ఆయన ఫ్యానులు తాడేపల్లిగూడెం స్టేషనులో ఆయన పేరున జేజేలుకొట్టూ రైలంతా వెతికారట. ఆయన కనుపించకపోవడంతో కృద్ధులై బోగీల లింకులు, వ్యాక్యూమ్ పంపు గొట్టాలు పీకేసి, పెట్టెల అద్దాలు పగలగొట్టేసి నానా బీభత్సం చేసి, తమ అభిమానం నిరూపించుకున్నారట

## యువతి ఆత్మహత్య

మద్రాషు పెరంబూరుకు చెందిన పెరియార్ నగర్‌లో 20 ఏళ్ళ శెల్వి అనే ఆమె జూలై 2వ తేదీన రైలు క్రిందపడి ఆత్మహత్య చేసుకున్నదట ఈమెకు నాలుగు నెలల క్రితమే వెంకటేష్ అనే అతనితో పెళ్ళయ్యిందట – మరిహనేం

## అక్రమ రవాణాదారుని ఆటకట్టు!

గుమ్మిడిపూడి ప్రాంతంలో ఆంధ్రా నుంచి తమిళనాడుకు అక్రమరవాణా చేస్తున్న వో యువకుడిని అతడు అక్రమరవాణా చేస్తూన్న 32 కిలోల గంజాయినీ పట్టుకున్నారట ఈ గంజాయి సుమారు 12 వేల ఖరీదున్నదట

## అంతుచిక్కని హత్యలు!

సేలం జలకంఠాపురం ఎల్లమ్మన్ రెడ్డియార్ అనే వూరుకు చెందిన 65 ఏళ్ళ పళనియప్పన్ అనే ఆయన అదేవూరికి చెందిన కుప్పుసామి అనే వో ఉపాధ్యాయుని పొలం కౌలుకు తీసుకుని పదేళ్ళుగా వ్యవసాయం చేసుకుంటూన్నాడట జూన్ నెల మొదటివారంలో ఆతని భార్యకు చెందిన అయిదు కాసుల బంగారు గొలుసు ఎవరో దొంగిలించారట పోలీసుల దర్యాప్తులో యీ విషయం వున్నదట. భార్య తన పుట్టింటికి వెళ్ళ, వంటరిగా రాత్రి యింట్లో పడుకున్న పళనియప్పన్‌ను ఎవరో తల పగలకొట్టి మొన్న చంపేశారట నంజకంఠాపురంలోని వో నూతిలో 50 ఏళ్ళ రాజా అనే అతని శవం నగ్నంగా తేలుతూ కనుపించిందట. సూర్యమలై కొండ మెట్లమీద 35 ఏళ్ళ వో యువకుని శవం పడివున్నదట ఆ యువకుడు ఎవరైనదీ చుట్టుపక్కలవాళ్ళు పోల్చలేకపోయారట ఒకే నెలలోని ఒక్క వారంలో జరిగిన యీ మూడు హత్యల విషయంలో పోలీసు దికాశెత్తిపోతోందట

## ముంచాన్‌పల్లిలో దోపిడి!

జూన్ 29 అర్ధరాత్రి ఆదిలాబాద్‌కు చెందిన ముంచాన్‌పల్లి గ్రామంమీద పీపుల్స్‌వార్ వర్గానికి చెందిన వో 13 మంది ఆయుధాలతో దాడిచేసి, నగా నట్రా, నగదూ, గట్రాలే కాకుండా బియ్యం కూడా వో 35 బస్తాలు దోచుకుపోయారట వీటన్నిటి కిమ్మత్తు వో లక్షట – గమ్మత్తేమిటంటే దోపిడీ అయిపోయాక ఆ గ్రామానికి ప్రభుత్వం మరింత పోలీసుబలగాన్ని పంపిందట – ముందెలా పంపగలదు!

## జర్మనీ వనిత ఆత్మహత్య

పశ్చిమజర్మనీకి చెందిన 23 ఏళ్ళ అలెగ్జాండ్రియా మిల్లర్ అనే ఆమె ఢిల్లీలో అశోక్ యాత్రానివాస్ ఎదుటి భవనం ఎనిమిదో అంతస్తు నుంచి దూకి 25వ తేదీ ఆత్మహత్య చేసుకున్నదట ఆ హోటలులో ఆమె కొన్నాళ్ళ నుంచి బసచేస్తోందట ఆత్మ హత్యకు కారణాలు పోలీసులు వెతుకుతున్నారట ●

## కథ వెనక కథ

ఆకాశానికెత్తేశారు ఆయన్ని

బొమ్మ ఎంతో బావుంది

"కథ స్టార్టింగే ఎంతో బావుంది

'ముగింపు అత్యద్భుతం!'"

'వర్ణనలెంతో బావున్నాయి'

'సంభాషణలు రంజుగా వున్నాయి"

'ఈ కథతో బం బంగారికి అంతర్జాతీయ ఖ్యాతి రావటం ఖాయం!

ఇలా బంగారి కథ గొప్పతనాన్ని పొగడ్తలతో ముంచేస్తుంటే ఓ మిత్రుడు

"పొగడ్తేనా? ఇంకేమైనా మందు విందు వుందా? లేదా సార్? ప్లీజ్ లోకల్ జర్నలిస్టులు వచ్చారు ఈ రోజు స్పెషల్‌గా ఏదైనా?

'వాటికి వెనకంజ వేస్తాడా మన రచయిత! కాదు, లేదంటే మేం ఇప్పుడు దబ్బిస్తాం కథ తాలూకు డబ్బుల చెక్కొస్తే అప్పుడిద్దురు గాని"

'దానికేం మహాబాగు! బంగారు ఆ రోజు రాత్రి 10 గంటలకిగాని ఇంటికి చేరలేదు సుమారు వెయ్యిన్ని ఐదు వందలరూపాయలచేతి బరువు అని మర్నాటి తెల్లవారిగాని తెల్సిరాలేదు అయితేనేం? ఇప్పటికి రెండు వేలయింది డబ్బు! కథ తాలూకు డబ్బులే కదా ఖర్చయింది పర్వాలేదు!

అనుకొన్న రోజు రానే వచ్చింది పరిమళం పత్రికల వారి చెక్ మూడువేల రూపాయలు అందింది ఎస్ బి ఐ లో క్యాష్ చేసి రెండు వేల తాలూకు అప్పు తీర్చి, ఆ సాయంత్రం పది వందలరూపాయల్తో గాంధీచౌక్, మిత్ర సమూహం దరిజేరాడు అప్పటికే చెక్కు సంగతి తెల్సుకున్న వాళ్ళు ఆవురావురుమంటూ కాచుక్కూర్చోలేదు

చెక్కొచ్చిందటగా

"అవును చెక్కొచ్చింది చిక్కు తెచ్చి పెట్టింది బాకీ వాళ్ళు లాగేసుకొన్నారు మిగిలింది వెయ్యి

"అదీ తియ్యవయ్యా బంగారూ!'

కిక్కు లేకపోతే జీవితంలో మజాపేదదీ?!"

రెపరెపలాడాయి పది వంద రూపాయల నోట్లు వైన్‌షాపు గల్లా పెట్టెలోకి చేరాయి ఖుషీగా విందు జరిగింది అంతేగాకుండా ఇంకా వంద రూపాయల చమురయింది బంగారికి! దానికంతా బెంబేలు పడే తరహా అతడికెప్పుడూ లేదు పీరువు కాదు ప్రసిద్ధ రచయితగా ముద్రపడ్డ బంగారు బంగారులాంటివారు! ఇచ్చుట పుచ్చుకొనుట అంతా ఆయనకు ఎరుకే

ఆ మందు విందు సందర్భంగా బంగారు తన కవితా దోరణిలో

ఓ రిక్వెష్టు' అన్నాడు

అందరూ "వ్వాట్" అంటూ అతడి వైపు చూశారు

"నా కథ నేను చదవాలి ఇప్పుడే ' గద్గద కంఠంతో చెప్పాడు

ఇప్పుడే! ఇక్కడే!? ఇటువంటి పరిస్థితుల్లోనే!!!" విస్తుపోయారు మస్తుగా మందు సేవించిన విస్కీ కిక్కులో చదవగలడో లేదో అన్న సంశయం వాళ్ళది

సరే చదివాడు బంగారు– ఆ కథ చదివినంతసేపూ అతనిలో మార్పులేదు ఏకదాటిగా చదివేడు!

ఆ కథలో మద్యపానం వల్ల ఓ కుటుంబం ఎలా నాశనమౌతుందో తెలిపాడాయన ఆ కథలో త్రాగుడెంత వినాశ హేతువో తెలిపే కథ అది! అంతా కథ ముగించే పర్యంతం ఆసక్తిగా విన్నారు శ్రోతల మిత్రులు!